సాక్షి తిరుపతి

మంగళవారం । 11 । ఏప్రిల్ । 2023



అదుపుతప్పి ఆర్టీసీ బస్సు బోల్తా

వడమాలపేట : సత్యవేడు నుంచి తిరుపతికి వెళుతున్న ఆర్టీసీ బస్సు అదుపుతప్పి వాగులో పడ డింది. ప్రయాణికులకు స్వల్పగాయాలయ్యాయి.

- 8లో



ప్రభుత్వ పథకాల సొమ్ముపై ఆంక్షలేంటి?

శ్రీకాళహస్తి రూరల్: ప్రభుత్వ పథకాల నగ దుపై బ్యాంకు మేనేజర్ ఆంక్షలు విధిస్తున్నారని పికారీలు ఆందోళన వ్యక్తం చేశారు.

- 8లో

	గరిష్ఠం	కనిష్ఠం
తిరుపతి	39	22
చిత్తూరు	38	21
తిరుమల	34	18
గూడూరు	39	23
నగరి	39	22

రంజాన్ వేళలు

	ఇఫ్తార్ మంగళవారం(సా)	సహర్ బుధవారం(ఉ)
తిరుపతి	6.28	4.42
చిత్తూరు	6.30	4.41
పుంగనూరు	6.32	4.45

బంగారం.. జలపుష్పం

బుడ్డ పక్కిల నుంచి ఉలసల వరకు.. జిలేబీల నుంచి బొమ్మిడాయిల వరకు.. కట్ల నుంచి కొర్రమీనుల వరకు.. గండి నుంచి గడ్డిమూస వరకు.. బంగారు తీగ నుంచి వంజరం వర కు.. వివిధ రకాల చేపలు. అరుదైనవి.. రుచిక రమైనవి.. సహజవాతావరణంలో భారీ సైజ్‌లో పెరిగినవి.. చూస్తేనే చవులూరించేవి.. నోట్లో వేసుకుంటే కరిగిపోయేవి.. ఆహారప్రి యుల జిహ్వాచాపల్యాన్ని పెంచేవి.. మత్స్యకా రులకు కాసుల వర్షం కురిపించేవి.. నిత్యం వేలాదిమందికి జీవనోపాధిని కల్పించేవి అర ణియార్ జలాశయంలోని చేపలు. మత్స్యసం పదకు కేరాఫ్‌గా మారింది ఈ ప్రాజెక్టు. ఏడాది పొడవునా సమృద్ధిగా నీరు నిల్వ ఉం డడంతో జలపుష్పాలకు జీవం పోస్తోంది.

- అరణియార్ జలాశయంలో అరుదైన చేపలు
- వివిధ సైజుల్లో రుచికరమైన మీనజాతులు
- వేటతో ఉపాధి పొందుతున్న మత్స్యకారులు
- పోటీపడి కొనుగోలు చేస్తున్న ఆహారప్రియులు



రంగురంగుల్లో జిలేబీలు





అమ్మకానికి సిద్ధంగా గండి, గడ్డి చేపలు

సాక్షి, తిరుపతి డెస్క్: ఉమ్మడి చిత్తూరు జిల్లా పరిధిలో అరణియార్ జలాశయం విశేష చేపలకు ప్రసిద్ధి. ఈ ప్రాజెక్టులో 50 గ్రాముల నుంచి 50 కిలోల బరువు చేప కూడా జీవిస్తుంది. గత ఏడాది నవంబర్‌లో భారీ వర్షాల కారణంగా కొత్తనీరు చేర డంతో చేపల పెంపకం మరింద ఊపందుకుంది. అరుదైన చేపలు జలాశయంలోకి వచ్చిచేరాయి. ఇం దులో ఆస్కార్ మీనం పసుపు, బంగారు వర్ణంలో చూపరులను విశేషంగా ఆకట్టుకుంటోంది.

అందుబాటులో వివిధ రకాలు..

జలాశయంలో కట్ల, రోహు, మ్రిగల, గ్రాస్ గడ్డి చేప, బంగారుతీగ, జిలేబీ, ఫైలెట్ జిలేబీ, నాటు పక్కిలు, ఉలసలు, బుడ్డపక్కిలు, కొర్రమీనులు, క్రాస్ బీడింగ్ జిలేబీ, రూప్‌చంద్, జెల్లలు ఇలా పలు రకాలు పెరుగుతున్నాయి. 0.25 కేజీ సైజుతో రొయ్యలు కూడా దొరుకుతున్నాయి. రిజర్వాయర్ లోకి వరద వచ్చినప్పుడు మత్స్యకారులకు భారీ చేపలు పడుతున్నాయి. ఈ క్రమంలోనే ఇటీవల కొప్పేడుకు చెందిన ఓ మత్స్యకార్మికుడి వలలో 26 కిలోల చేప పడింది. నీరు తగ్గిపోతున్నప్పుడు జలాశయం తీరంలో ఏర్పడే గుంతల్లో కొర్రమీనులు లభిస్తున్నాయి. వీటిని మత్స్యకారులు కిలో రూ.200 నుంచి 250కి అమ్ముతున్నారు. వ్యాపారులు కిలో రూ.300 నుంచి రూ.400 వరకు విక్రయిస్తున్నారు. మిగిలిన చేపలు కిలో రూ.100 నుంచి రూ.150కే లభిస్తున్నాయి.



వందల కుటుంబాలకు జీవనోపాధి

అరణియార్‌లో చేపలు పెంపకం వల్ల పిచ్చాటూరు, నింద్ర, కేవీబీ పురం, మండలాల్లోని వందలాది మత్స్యకార కుటుంబాలకు జీవనోపాధి లభిస్తోంది. వీరిలో కొందరు చేపలు పట్టేవాళ్లు ఉంటే మరి కొం దరు వాటిని బయటకు తీసుకువెళ్లి అమ్ముకునే వాళ్లు ఉన్నారు.

1982లో మత్స్యకేంద్రం ఏర్పాటు

అరణియార్‌లో చేపలు ఉత్పత్తిని పెంపొందించ డానికి 1982లో మత్స్యకేంద్రం ఏర్పాటు చేశారు. ఇందులో చేప పిల్లలు పెంచేందుకు 19 తొట్లు ఉన్నాయి. వీటిలో ఏటా 15 నుంచి 20 లక్షల చేప పిల్లలను పెంచుతారు. వాటిని అరణియార్‌తో పాటు చుట్టు పక్కల చెరువుల్లో వదులుతుంటారు.

భలే డిమాండ్

అరణియార్ చేపల రుచికి చేపల ప్రియులు ముగ్ధులవుతుంటారు. జాలర్లు చేపలతో ప్రాజెక్టు గట్టుపైకి రావడమే ఆలస్యం. ఎగబడి మరీ కొనుగోలు చేసేస్తుంటారు. పిచ్చాటూరుతో పాటు తమిళనాడు, తిరుపతి, చిత్తూరు తదితర ప్రాంతాల వారు సైతం ఇక్కడ నుంచి చేపలను తీసుకెళుతున్నారు. ముఖ్యంగా ఆది, సోమ, మంగళ, బుధ, గురు వారాల్లో డిమాండ్ ఎక్కువ.



చేపలను శుభ్రం చేస్తున్న మత్స్యకార్మికుడు

ఆ చేపలు పోషకాలు కలిగినవి



గుంటల్లో, చిన్న చెరువుల్లో కృత్రిమ మేత పెట్టి పెరిగే చేపల కన్నా అరణియార్‌లో సహజ సిద్ధంగా పెరిగే చేపల్లో మంచి పోషకాలు లభిస్తాయి. చేపలు తినడం వల్ల గుండె జబ్బులు ఉన్నవాళ్లకు మంచిది. చేపల్లో కొవ్వు పదార్థం ఉండదు. చేపలు తింటే కళ్ల సమస్యలు తలెత్తవు.

–డాక్టర్ ముకుందరాజు, రిటైర్డ్ ఆయుర్వేద వైద్యాధికారి, పిచ్చాటూరు

రకరకాల చేపలు



గత మూడేళ్లుగా జలాశయంలో నీరు పుష్కలంగా ఉంది. దీంతో ఎక్కువ సంఖ్యలో రకరకాల చేపలు చిక్కుతున్నాయి. చేప సైజు కూడా భారీగా పెరిగింది. ప్రభుత్వ ప్రోత్సాహం తోడవడంతో మా జీవితాలు ప్రస్తుతం ప్రశాంతంగా సాగిపోతున్నాయి. ఆహార ప్రియులు భారీగా తరలివచ్చి కొనుగోలు చేస్తున్నారు.

– కృష్ణన్, మత్స్యకారుడు, పిచ్చాటూరు మండలం

అరుదైన చేపలకు నిలయం



అరణియార్ మత్స్య కేంద్రం జిల్లాలోనే పెద్దది. అరుదైన చేపలకు ప్రసిద్ధి. ఏటా నవంబర్, డిసెంబర్‌లో 10 లక్షల చేప పిల్లలను జలాశయంలో వదులుతాం. మత్స్యకారులు స్వేచ్ఛగా వేటకు వెళ్లే అవకాశం కల్పించాం. నిత్యం ఏదో ఒక కొత్తరకం చేప వలకు చిక్కుతుంటుంది. ఇలాంటి అరుదైన చేపల్లో పోషకాలు అధికంగా ఉంటాయి.

– నరేంద్రబాబు, ఎఫ్‌డీఓ, మత్స్యకేంద్రం, పిచ్చాటూరు



బొమ్మిడాయిలు.. పక్కిలు.. జెల్లలు



కొర్రమీనులు



ఆస్కార్ జిలేబీ

అరణియార్ ప్రాజెక్టులో అరుదైన ఆస్కర్ జిలేబీ సోమవారం జాలర్ల వలకు చిక్కింది. పిచ్చాటూరు ఎస్టీ కాలనీకి చెందిన మారయ్య విసిరిన వలలో ఈ చేప పడింది. దీనిపై మత్స్యశాఖ అధికారి నరేంద్రబాబు మాట్లాడుతూ ప్రాజెక్టు సమీపంలోని శేషంపేటలో శేఖర్ అనే రైతు గత ఏడాది కలర్ చేప పెంపకం చేపట్టాడన్నారు. నవంబర్‌లో కురిసిన భారీ వర్షాలకు శేఖర్ చేపల గుంట మునిగిపోయింది. అందులోని చేపలు కొన్ని అరణియార్ జలాశయంలోకి చేరాయని తెలిపారు. అవే అప్పుడప్పుడు జాలర్లకు చిక్కుతున్నట్లు వెల్లడించారు.

మారయ్య వలకు చిక్కిన ఆస్కార్ జిలేబీ



బంగారుతీగ

న్యూస్‌రీల్

విద్యార్థులకు కెరీర్‌పై కౌన్సెలింగ్

సూళ్లూరుపేట : పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులకు కెరీర్‌పై డిపార్ట్‌మెంట్ ఆఫ్ యూత్ సర్వీసెస్ సెట్విన్ తిరుపతి వారు సోమవారం కౌన్సెలింగ్ ఇచ్చారు. డిగ్రీ పూర్తి చేసిన తర్వాత విద్య, ఉపాధి అవకాశాలపై అవగాహన కల్పించారు. పర్సనాలిటీ డెవలప్‌మెంట్ ప్రాముఖ్యతను వివరించారు. కార్యక్రమంలో సెట్విన్ సర్వీసెస్ జిల్లా మేనేజర్ కె.మోహన్, ఎస్ఎస్ రెడ్డి, సీనియర్ మేనేజర్ కోటిల్య, ప్రిన్సిపల్ ఎస్ఎల్‌బీ శంకరశర్మ, జేకేసీ కో–ఆర్డినేటర్ యల్లమందరావు పాల్గొన్నారు.

గురుకులంలో ప్రవేశానికి దరఖాస్తులు

వెంకటగిరి : పట్టణంలోని గురుకుల విద్యాలయం (ఏపీఆర్ఈఐఎస్)లో ఇంటర్ ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపల్ సరస్వతీదేవి తెలిపారు. సోమవారం ఆమె మాట్లాడుతూ ఆసక్తిగలవారు ఈ నెల 24వ తేదీలోపు జ్ఞిఇటు ౖఇటట ౖఇఛిజటటు జీ వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. అభ్యర్థులకు మే 20వ తేదీన ప్రవేశ పరీక్ష ఉంటుందని వెల్లడించారు.

గల్ఫ్‌లో ఉపాధి కల్పనకు శిక్షణ



వెంకటరమణారెడ్డి, కలెక్టర్

తిరుపతి అర్బన్ : గల్ఫ్ దేశాలలో ఉపాధి కల్పనకు ప్రత్యేక శిక్షణ ఇస్తున్నట్లు కలెక్టర్ వెంకటరమణారెడ్డి తెలిపారు. సోమవారం ఆయన మాట్లాడుతూ నకిలీ ఏజెంట్ల బారిన పడి మోసపోకుండా ఏపీ నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం చేపట్టామన్నారు. 18 నుంచి 45 ఏళ్లలోపు కనీసం ఐదోతరగతి చదివిన మహిళలకు హౌస్ కీపింగ్, కుకింగ్‌లో శిక్షణ ఇచ్చి ఉపాధి కల్పించనున్నట్లు వెల్లడించారు. అలాగే ఆయా దేశాల చట్టాలు, వారి సంస్కృతులు, పద్ధతులు, అలవాట్లపై అవగాహన పెంపొందిస్తారని వివరించారు. ఇక్కడ నుంచి వెళ్లిన వారికి జీతభత్యాలు, ఇతర విషయాల్లో ఇబ్బందులు తలెత్తితే భారత రాయబార కార్యాలయం బాధ్యత తీసుకుంటుందని భరోసా ఇచ్చారు. ఆసక్తిగలవారు 7675827308 నంబర్‌లో సంప్రదించాలని సూచించారు.

శ్రీసిటీలో విద్యుత్ సమస్యలపై చర్చ



మాట్లాడుతున్న ఎస్ఈ కృష్ణారెడ్డి

సత్యవేడు: ఎస్పీడీసీఎల్ తిరుపతి రీజియన్ ఎస్ఈ (ఆపరేషన్స్) ఎం. కృష్ణారెడ్డి సోమవారం శ్రీసిటీని సందర్శించారు. అనంతరం ఆయన పరిశ్రమల ప్రతినిధులతో నిర్వహించిన చర్చాకార్యక్రమంలో పాల్గొన్నారు. శ్రీసిటీలో విద్యుత్ డిమాండ్, పరిశ్రమలు ఎదుర్కొంటున్న విద్యుత్ అంతరాయాలు, ఇతర సమస్యలను అడిగి తెలుసుకున్నారు. నాణ్యమైన విద్యుత్ సరఫరా చేస్తామని హామీ ఇచ్చారు. ప్రతి మూడు నెలలకు ఒకసారి ఇదేవిధంగా సమావేశం నిర్వహించి సమస్యలు పరిష్కరిస్తామని స్పష్టం చేశారు. కార్యక్రమంలో శ్రీసిటీ ప్రెసిడెంట్ (ఆపరేషన్స్) సతీష్ కామత్, ఎలక్ట్రికల్ హెడ్ డీఎస్ రెడ్డి, పుత్తూరు ఈఈ చిన్న రెడ్డప్ప పాల్గొన్నారు.

పది పరీక్షకు 309 మంది గైర్హాజరు

తిరుపతి ఎడ్యుకేషన్ : జిల్లాలోని 152 కేంద్రాల్లో సోమవారం నిర్వహించిన పదోతరగతి మ్యాథ్స్ పరీక్షకు 309 మంది విద్యార్థులు గైర్హాజరైనట్లు డీఈఓ శేఖర్ తెలిపారు. మొత్తం 27,543 మందికి గాను 27,234మంది విద్యార్థులు హాజరైనట్లు వివరించారు. గురువారం సైన్స్ పరీక్ష నిర్వహించనున్నట్లు తెలిపారు.

16 నుంచి భాష్యకార్ల ఉత్సవం

తిరుమల: తిరుమల శ్రీవారి ఆలయంలో ఈ నెల 16 నుంచి మే 5వ తేదీ వరకు బాష్యకార్ల ఉత్సవం నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా రోజూ స్వామివారికి ఉభయం సమర్పించనున్నారు. రామానుజాచార్యులవారు జన్మించిన వైశాఖ మాస అరుద్ర నక్షత్రాన్ని పురస్కరించుకుని 25వ తేదీన భాష్యకార్ల సాత్తుమొర జరిపించనున్నారు.

చంద్రగిరి వాసులకు చెవిరెడ్డి కానుక



ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డిని సత్కరిస్తున్న మహిళా వ్యాపారులు

- చంద్రగిరిలో సంత గేటు ఉచితం
- విక్రయదారులకు ఊరట
- కొనుగోలు దారులకు భరోసా

పాకాల : చంద్రగిరి నియోజకవర్గ ప్రజలకు ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి కానుక ఇచ్చారు. నియోజకవర్గంలోని ఆరు మండలాల్లో ఉన్న 11 వారపు సంతలు, దినసరి మార్కెట్లలో ఇకపై సంత గేటు రుసుము వసూలు ఉండదని ప్రకటించారు. ఈ మేరకు తన సొంత నిధులు వెచ్చించనున్నట్టు ఆయన స్పష్టం చేశారు. ఇందులో భాగంగా పాకాల మండలంలో నిర్వహిస్తున్న వారపు సంత, దినసరి మార్కెట్‌లో రైతులు, వ్యాపారులు ఎలాంటి రుసుములు చెల్లించాల్సిన అవసరం లేదని పేర్కొన్నారు. సోమవారం స్థానికంగా జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ చంద్రగిరి పట్టణంలో దినసరి మార్కెట్ సంతగేటును పదేళ్ల క్రితమే రద్దు చేశామన్నారు. దీన్ని ఇప్పుడు నియోజకవర్గవ్యాప్తంగా ఉన్న అమలు చేయనున్నట్టు వెల్లడించారు. పంచాయతీల అభివృద్ధికి కావాల్సిన ఆర్థిక వనరులను సమకూర్చడం తన బాధ్యతని స్పష్టం చేశారు. రుసుము చెల్లించకుండా రైతులు తాము పండించిన పంటను స్వేచ్ఛగా విక్రయించుకునే అవకాశం కల్పించిన ఎమ్మెల్యే చెవిరెడ్డికి పలువురు రైతులు, వ్యాపారులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా వ్యాపారులు, రైతులు ఆయన్ను ఆప్యాయంగా సత్కరించి అభిమానాన్ని చాటుకున్నారు.



వారపుసంతను పరిశీలిస్తున్న చెవిరెడ్డి

వైభవంగా గిరీశ్వరయ్య తిరునాళ్ల



శివపార్వతులకు కల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు

దక్కిలి : మండలంలోని దేవునివెల్లంపల్లెలో వెలసిన స్తంభాలగిరీశ్వరయ్యస్వామి తిరునాళ్ల సోమవారం అత్యంత వైభవంగా నిర్వహించారు. మన రాష్ట్రంతోపాటు పొరుగు రాష్ట్రాల నుంచి సైత పెద్దసంఖ్యలో భక్తులు హాజరయ్యారు. ఆలయ ప్రాంగణంలో మహిళలు వరపడ్డారు. స్వామి శిష్యులు గురుకుల పాపయ్యస్వామి, పోలయ్యస్వామి సమాధుల వద్ద ప్రత్యేక పూజలు చేశారు. తిరునాళ్ల సందర్భంగా శివపార్వతులను విశేషంగా అలంకరించారు. గిరిజన సంప్రదాయం ప్రకారం స్వామివారికి సుప్రభాతం, అభిషేకం చేసి మహాహారతి సమర్పించారు. అనంతరం ఆలయంలో గణపతి పూజ, కళశస్థాపన, నవగ్రహ హోమం జరిపించారు. స్వామివారి చిత్రపటాన్ని పురవీధుల్లో ఊరేగించారు. భక్తులకు అన్నదానం చేపట్టారు. భక్తుల సౌకర్యార్థం ఆర్టీసీ ప్రత్యేక బస్సు సర్వీసులను ఏర్పాటు చేసింది. జాతరలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు ఏర్పడకుండా పకడ్బందీగా ఏర్పాట్లు చేశారు. దేవదాయశాఖ ఈఓ శ్రీధర్‌నాయుడు , ఆలయ కమిటీ చైర్మన్ నర్రావుల ప్రకాశం నాయుడు పర్యవేక్షించారు. గూడూరు డీఎస్పీ సూర్యనారాయణరెడ్డి , వెంకటగిరి సీఐ రామకృష్ణ ఆధ్వర్యంలో గట్టి బందోబస్తు నిర్వహించారు.

పట్టువస్త్రాలు సమర్పించిన నేదురుమల్లి

స్వామి, అమ్మవార్లకు వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు, వెంకటగిరి నియోజకవర్గ సమన్వయకర్త నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి పట్టువస్త్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా ఆయనకు ఆలయ అధికారులు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం కమనీయంగా శివపార్వతుల కల్యాణం నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ నర్రావుల ప్రకాశంనాయుడు, ఎంపీపీ గోను రాజశేఖర్, వైస్ ఎంపీపీ గడ్డం చంద్రశేఖర్‌రెడ్డి, జేసీఎస్ మండల ఇన్‌చార్జి చింతల శ్రీనివాసులురెడ్డి పాల్గొన్నారు.



పట్టువస్త్రాలు తీసుకువస్తున్న రామ్‌కుమార్‌రెడ్డి

మృత్యుంజయునికి ప్రత్యేక పూజలు



విశేషాలంకారంలో మృత్యుంజయస్వామి

శ్రీకాళహస్తి: ముక్కంటి ఆలయంలోని మృత్యుంజయస్వామికి సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా స్వామివారికి పాలు, పంచామృతం, చందనం, విభూతి, పచ్చకర్పూరంతో అభిషేకం చేశారు. అనంతరం విశేషంగా అలంకరించి ధూప, దీప నైవేద్యాలు, హారతి సమర్పించారు.

ప్రభుత్వాస్పత్రుల్లో కోవిడ్ మాక్‌డ్రిల్



ఆక్సిజన్ నిల్వలను పరిశీలిస్తున్న డీఎంహెచ్ఓ శ్రీహరి

తిరుపతి తుడా : నగరంలోని ప్రభుత్వాస్పత్రుల్లో సోమవారం పకడ్బందీగా కోవిడ్ మాక్‌డ్రిల్ నిర్వహించారు. డీఎంహెచ్ఓ శ్రీహరి మాట్లాడుతూ కోవిడ్ పాజిటివ్ కేసులు పెరిగే అవకాశముందన్న హెచ్చరికలతో ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటున్నామన్నారు. అందులో భాగంగా ఆయా ఆస్పత్రుల్లో వసతులు, ఏర్పాట్లపై మాక్‌డ్రిల్ చేపట్టామని వెల్లడించారు. ఈ సందర్భంగా స్విమ్స్ శ్రీపద్మావతి వైద్యకళాశాల, రుయా ఆస్పత్రుల్లో తనిఖీలు చేశారు. ఆక్సిజన్ నిల్వలు, బెడ్ల సామర్థ్యం, చికిత్సకు అవసరమైన మందులపై ఆరా తీశారు. ఈ మేరకు నివేదిక సిద్ధం చేసి ప్రభుత్వానికి పంపనున్నట్లు తెలిపారు. కోవిడ్ కేసులు పెరిగినా అందుకు తగ్గట్టు అన్నీ సిద్ధంగా ఉన్నాయన్నారు. జ్వరం, దగ్గు, జలుబు తదితర లక్షణాలుంటే వెంటనే వైద్యులను సంప్రదించాలని సూచించారు. కోవిడ్ నిర్ధారణ పరీక్షలు చేయించుకోవాలని, పాజిటివ్ వస్తే తగు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. ప్లాంట్ నుంచి ఆక్సిజన్ సరఫరా చేసే పైప్‌లైన్లు, గేట్లు, సిలెండర్లను పూర్తి స్థాయిలో చెక్‌చేసుకోవాలని సిబ్బందికి సూచించారు. రుయా సూపరింటెండెంట్ డాక్టర్ నాగమునీంద్రుడు, అనస్తీషియా విభాగాధిపతి డాక్టర్ రాధ, డాక్టర్ యాదవేందర్‌రెడ్డి, సీఎస్ఆర్ఎంఓ డాక్టర్ లక్ష్మానాయక్, డాక్టర్ యోగఅవినాష్ రెడ్డి, డాక్టర్ రవిశంకర్, ఆస్పత్రి అడ్మిన్ ఉమామహేశ్వరరావు పాల్గొన్నారు.

సచివాలయ సెక్రటరీ సస్పెన్షన్

తిరుపతి తుడా : విధి నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన తిరుమల రెడ్డినగర్ సచివాలయ సెక్రటరీ (వీఆర్‌ఓ) ప్రసాద్‌ను మున్సిపల్ కమిషనర్ హరిత సోమవారం సస్పెండ్ చేశారు. రీసర్వేలో వార్డు వెనుకబడి ఉండడంతోపాటు, యూనిఫామ్ ధరించకుండా విధులకు హాజరుకావడంపై కమిషనర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రసాద్ ఇదివరకు 42వ డివిజన్‌లో పనిచేసే సమయంలో ఓ మహిళా ఉద్యోగితో అసభ్యంగా ప్రవర్తించి 3నెలల పాటు సస్పెన్షన్‌కు గురవడం గమనార్హం

హెరిటేజ్ ఫ్యాక్టరీ వద్ద ఆందోళన

- పాత వాహనాలను నిలుపుదల చేస్తున్నట్లు సంస్థ నిర్వాహకుల వెల్లడి
- కాల పరిమితి ఉన్నప్పటికీ ఎలా నిలుపుతారంటూ ఆందోళనకు దిగిన లారీ యజమానులు
- రెండు గంటలపాటు రాకపోకలు బంద్



హెరిటేజ్ ప్రధాన ద్వారం వద్ద అడ్డుగా పెట్టిన ద్విచక్ర వాహనాలు

చంద్రగిరి: మండల పరిధిలోని కాశిపెంట్ల సమీపంలో ఉన్న హెరిటేజ్ ఫ్యాక్టరీ వద్ద లారీ, ట్యాంకర్ యజమానులు, డ్రైవర్లు సోమవారం ఆందోళకు దిగారు. ఫ్యాక్టరీ ప్రధాన గేటు వద్ద ద్విచక్ర వాహనాలను అడ్డుగా పెట్టి సుమారు రెండు గంటల పాటు నిరసనకు దిగారు. వివరాలివీ.. హెరిటేజ్ ఫ్యాక్టరీకి కొన్నేళ్లుగా స్థానిక లారీ, ట్యాంకర్ యజమానులు పాల సరఫరా, ఫ్యాక్టరీ నుంచి తయారయ్యే పదార్థాలను రాష్ట్ర నలుమూలలకు తరలిస్తున్నారు. ఈ క్రమంలో ఫ్యాక్టరీ నిర్వాహకులు పాత లారీ, ట్యాంకర్ల ద్వారా ఇకపై సరఫరా చేయరాదని, ప్రత్యామ్నాయంగా కొత్త వాహనాల ద్వారా కొనుగోలు చేయాల్సి ఉంటుందని తెల్చి చెప్పారు. దీంతో వాహన యజమానులు, డ్రైవర్లు ఆవేదనకు లోనయ్యారు. సుమారు రెండు గంటలకు పైగా వాహనాలను అడ్డుగా పెట్టడంతో ఎక్కడి వాహనాలు అక్కడే ఆగిపోయాయి. వారు మాట్లాడుతూ నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఓ అధికారి తమపై కక్షపూరితంగా వ్యవహరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం నడుస్తున్న లారీ, ట్యాంకర్‌లకు కాల పరిమితి ఉందని, అలాంటప్పుడు వాటిని అనుమతించకపోవడం ఏమిటని వారు ప్రశ్నించారు. ప్రస్తుతం నెలకు 7,500 కిలోమీటర్ల రవాణాకు మాత్రమే ప్లాంటు అనుమతిస్తోందని, వాటిని 9వేలకు పెంచాలని డిమాండ్ చేశారు. సమాచారం తెలుసుకున్న మీడియా అక్కడకు చేరుకోగానే, నిర్వాహకులు ఆందోళనకారులకు సర్దిచెప్పారు.



బంగారం :

24 క్యారెట్లు 10 గ్రాములు	రూ.62,140
22 క్యారెట్లు ఒక గ్రాము	రూ.5,550
వెండి:	
హోల్‌సేల్ ధర (కిలో)	రూ.76,200
రిటైల్ వెండి గ్రాము	రూ.78.20

చెరువు కబ్జాపై చర్యలకు వినతి


తహసీల్దార్ రామయ్యకు విన్నవిస్తున్న గ్రామస్తులు

పెళ్లకూరు : అనకవోలు పంచాయతీ సర్వే నంబరు 207లో ఉన్న వెంకటరాయగుంట చెరువును టీడీపీ నేతలు కబ్జా చేశారని, దీనిపై చర్యలు చేపట్టాలని తహసీల్దార్ రామయ్యకు గ్రామస్తులు సోమవారం విన్నవించారు. ఈ చెరువు నుంచి వ్యవసాయానికి సాగునీరు అందుతుందని, ఇటీవల పెరుమాళ్లపల్లి, గుర్రప్పనాయుడుకండ్రిగ గ్రామాలకు చెందిన టీడీపీ నాయకులు శేఖర్‌నాయుడు, సుబ్రమణ్యం నాయుడు యంత్రాలతో కట్టను తొలగించి తమ భూముల్లో కలిపేసుకున్నారని పేర్కొన్నారు. తహసీల్దార్ మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో పరిశీలించి చర్యలు తీసుకుంటామని తెలిపారు. కార్యక్రమంలో గ్రామస్తులు చిరంజీవి, వెంకటేశ్వర్లు, శేఖర్, వెంకటకృష్ణయ్య, గురవయ్య, మురళి, సుబ్రమణ్యం పాల్గొన్నారు.

ఆటోను ఢీకొన్న కారు


ఘటనాస్థలంలో ఆటో, కారు


గాయపడిన సుప్రియ, సుమలత

దొరవారిసత్రం : మండలంలోని తల్లంపాడు వద్ద సోమవారం ఆటోను కారు ఢీకొనడంతో ముగ్గురు మహిళలు గాయపడ్డారు. వివరాలు.. తడ మండలం మాంబట్టు ప్రాంతంలోని భారత్ కంపెనీకి ఆటోలో మహిళా కార్మికులు వెళుతుండగా ప్రమాదం జరిగింది. సుప్రియ, సుమలత, శ్రీలేఖ అనే కార్మికులకు గాయాలయ్యాయి. క్షతగాత్రులను చికిత్స నిమిత్తం సూళ్లూరుపేట ప్రభుత్వాస్పత్రికి తరలించారు. పోలీసులకు ఎలాంటి ఫిర్యాదు అందలేదు.

విశ్రాంత టీచర్ ఇంట్లో చోరీ

కోట:స్థానిక కోటరెడ్డిబావి వీధిలోని తన ఇంట్లో గుర్తుతెలియని వ్యక్తులు చోరీకి పాల్పడినట్లు విశ్రాంత ఉపాధ్యాయుడు నజీర్ బాషా సోమవారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. కుటుంబ సభ్యులతో రెండురోజుల క్రితం చెన్నైకు వెళ్లి తిరిగి వచ్చేసరికి చోరీ జరిగినట్లు వెల్లడించారు. ఇంటి తాళాలు పగలగొట్టి బీరువా లోని రూ.20వేల నగదు, ,ఏడు సవర్ల బంగారు, వెండివస్తువులను అపహరించారని పేర్కొన్నారు.

ప్రభుత్వ పథకాల సొమ్ముపై ఆంక్షలేంటి?


ఆందోళన చేస్తున్న షికారీలు

- పల్లం సప్తగిరి గ్రామీణ బ్యాంకు మేనేజర్ తీరుపై షికారీల ఆగ్రహం

శ్రీకాళహస్తి రూరల్: నిరుపేదల కోసం రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలలో భాగంగా వస్తున్న నగదును డ్రా చేసుకోనీయకుండా పల్లం సప్తగిరి గ్రామీణ బ్యాంకు మేనేజర్ ఆంక్షలు విధిస్తున్నారని, ఆయనపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ శ్రీకాళహస్తి మండలం ఈశ్వరయ్య కాలనీకి చెందిన షికారీలు సోమవారం తమ కాలనీ వద్ద ఆందోళన చేశారు. వారు మాట్లాడుతూ, తమ కాలనీ మహిళలు డ్వాక్రా గ్రూపుల్లో ఉంటూ బ్యాంకు రుణాలు పొందారన్నారు. నవరత్నాల్లో భాగంగా నిరుపేదలకు చెల్లిస్తున్న సొమ్మును పాత అప్పులకు జమచేసుకోకుండా అక్కా చెల్లెమ్మలకు చెల్లించాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాలు ఇచ్చినా సప్తగిరి గ్రామీణ బ్యాంకు మేనేజరు బేఖాతరు చేస్తున్నారని షికారీలు ధ్వజమెత్తారు. తాము చేసిన అప్పు కంతుల వారీగా చెల్లిస్తున్నా పాత అప్పులు పూర్తిగా చెల్లిస్తేకానీ విత్‌డ్రా చేసుకునేందుకు వీల్లేదంటూ మోకాలడ్డుతున్నారని నిరసన వ్యక్త చేశారు. ఉన్నతాధికారులైనా స్పందించి తమకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.

బాక్సింగ్ అసోసియేషన్‌కు జిల్లా కమిటీ


జిల్లా బాక్సింగ్ సంఘం సభ్యులు

తిరుపతి కల్చరల్: ఏపీ బాక్సింగ్ అసోసియేషన్ జిల్లా కమిటీని సోమవారం ఎంపిక చేశారు. సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లక్ష్మణ్‌దేవ్ ఆధ్వర్యంలో ఓ ప్రైవేటు హోటల్లో నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో కమిటీ ఎన్నిక చేపట్టారు. తిరుపతి ఒలింపిక్ అసోసియేషన్ అధ్యక్షుడు వై.ప్రవీణ, కార్యదర్శి శ్రీధర్ ఎన్నికల ప్రక్రియ నిర్వహించారు. అసోసియేషన్ అధ్యక్షుడుగా ఎం.హేమ్‌కుమార్, ప్రధాన కార్యదర్శిగా కైలాష్, కోశాధికారిగా ఎన్.సాయిశివ, ఉపాధ్యక్షులుగా వి.రాజా, శివకుమార్‌రెడ్డి, సాయికిరణ్‌రెడ్డి, సంయుక్త కార్యదర్శిగా సురేష్ ఎంపికయ్యారు. చీఫ్ కోచ్ వెంకటేశ్వరరావు బాక్సర్ జి.రమ్య పాల్గొన్నారు.

ప్రాణం తీసిన ఈత సరదా


సాహిత్ నీలవర్మ(ఫైల్)


విద్యార్థి మృతదేహం


బావి దగ్గర విలపిస్తున్న తల్లిదండ్రులు

రామచంద్రాపురం: మండలంలోని గణేశ్వరపురం పంచాయతీ కొత్తకండ్రిగ వద్ద బావిలో సోమవారం ఓ విద్యార్థి ఈతకు వెళ్లి మృతి చెందాడు. వివరాలు... తిరుపతి సుభాష్ నగర్‌కు చెందిన నారాయణరాజు కుమారుడు సాహిత్ నీలవర్మ(17) ఓ ప్రైవేట్ కళాశాలలో ఇంటర్ చదువుతున్నాడు. స్నేహితులతో కలిసి ఈత కొట్టేందుకు వ్యవసాయ పొలం వద్ద బావిలోకి దిగాడు. ప్రమాదశాత్తు మృతి చెందాడు. తోటి స్నేహితులు విద్యార్థి తండ్రికి ఫోనులో సమాచారం అందించారు. తల్లిదండ్రులు ఘటనాస్థలానికి చేరుకుని విలపించారు. తిరుపతి అగ్నిమాపక సిబ్బంది విద్యార్థి మృతదేహాన్ని బయటకు తీశారు. ఎస్‌ఐ గిరిబాబు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

గంజాయి విక్రేతల అరెస్ట్


నిందితుల అరెస్ట్ చూపుతున్న పోలీసులు

గూడూరు : పట్టణంలోని మినీ బైపాస్‌రోడ్డులో గంజాయి విక్రేతలు ముగ్గురిని పోలీసులు సోమవారం అరెస్ట్ చేశారు. వివరాలు.. బైపాస్‌కు జాతీయ రహదారి కలిసే ప్రాంతంలోని ముళ్ల చెట్ల వద్ద నిందితులు గంజాయితో సంచరిస్తుండగా అదుపులోకి తీసుకున్నట్లు ఎస్‌ఐ శేషమ్మ తెలిపారు. వారి నుంచి రూ.2.6లక్షల విలువైన గంజాయి స్వాధీనం చేసుకున్నామన్నారు. నెల్లూరు వెంగళరావు నగర్‌కు చెందిన చెరుకూరు వెంకటేశ్వర్లు, అతని భార్య స్వర్ణలతతోపాటు, బీవీ నగర్‌కు చెందిన ఉషను నిందితులుగా గుర్తించామని వివరించారు. దాడిలో హెడ్ కానిస్టేబుల్ కిరణ్‌సింగ్, కానిస్టేబుళ్లు రమేష్, ఆనంద్, కృష్ణ, బాషా, రవి, రాంప్రసాద్ పాల్గొన్నారు.

మనస్తాపంతో వ్యక్తి ఆత్మహత్య

చిల్లకూరు : మండలంలోని ఓడూరు పంచాయతీ పున్నపువారిపాళెంలో సోమవారం ఓ వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. వివరాలు.. గ్రామానికి చెందిన కొండేటి మస్తానయ్య(28) అనే వ్యక్తికి ఐదేళ్ల క్రితం వివాహమైంది. ఈ క్రమంలో భార్య అలిగి పుట్టింటికి వెళ్లిపోయింది. దీంతో మనస్తాపం చెందిన మస్తానయ్య పురుగుల మందు తాగేశాడు. కుటుంబీకులు నెల్లూరులోని ఓ ఆస్పత్రికి తరలించగా చికిత్సపొందుతూ మృతి చెందాడు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

అదుపు తప్పి ఆర్టీసీ బస్సు బోల్తా


ప్రయాణికులను బయటకు తీస్తున్న దృశ్యం

వడమాలపేట : సత్యవేడు నుంచి తిరుపతికి వెళుతున్న ఆర్టీసీ బస్సు వడమాలపేట వద్ద అదుపుతప్పింది. చీమల వారి వాగుపై నిర్మించిన బ్రిడ్జి పక్కన పడిపోయింది. అయితే స్వల్ప గాయాల తో ప్రయాణికులు బయటపడ్డారు. ప్రమాదం జరిగినప్పుడు బస్సులో సుమారు 60 నుంచి 70 మంది ప్రయాణికులు ఉన్నారని సిబ్బంది తెలిపారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

TIRUPATI URBAN DEVELOPMENT AUTHORITY: TIRUPATI

Roc. No. 337/G1/2023 Dated:10.04.2023

PUBLIC NOTICE

TUDA has proposed Road Development plan of existing road to be widened to 30 MT (100 Feet) Road as per Master plan from Cherlopalli Junction to Srinivasa Mangapuram Junction, Tirupati Rural Mandal.

The Road Development Plan / Master Plan extracts shwoing the above mentioned road is placed in the notice board at TUDA Office and also in TUDA Website in www.tudaap.in

Hence, the general public are hereby informed to submit any objections / suggestions in this regard within 15 days from the date of publication, to the Vice chairman, TUDA pertaining to the above proposals failing which it will be construted that there are no objections, / suggestions etc and the above proposals will be processed as per rules

Sd/- S.HARIKRISHNA, M.A., M.Phil, Vice-Chairman, TUDA, Tirupati

